# విదూషకుల వింత దీపావళి!


సినీ వాయస్

"అమ్మా! అమ్మా! అయినా రూపాయలు ఇచ్చావే. చిచ్చుబుడ్లు కొనుక్కుంటాను' అంటాడు రాజబాబు తన తల్లి సూర్యకాంతం దగ్గరికెళ్ళి "ఏమిట్రోయ్! చిచ్చుబుడ్లు అంటున్నావు ఈ రోజు క్రొత్తగా. ఆ బుడ్లు ఏమయ్యాయి? ఈ బుడ్లు కావాలంటున్నావు? ఏమిటి సంగతి" అంటుంది సూర్యకాంతం.

"నీకు తెలియదేంటి! దీపావళి కదుటే. అందుకే చిచ్చుబుడ్లు అడిగాను" అన్నాడు రాజబాబు. "ఓరి నీ దుంప తెగ. మొఖానికి చిచ్చుబుడ్లు కావాలా? చిరిగవ్వ కూడా ఇవ్వను" అంటుంది సూర్యకాంతం. "నా డాడీ సరే ఇవ్వడు. కనీసం కాల్చడానికైనా ఇస్తావనుకున్నాను" అంటూ నిక్కున్నాడు రాజబాబు. తల్లీ కొడుకుల సంభాషణ వింటూవున్న అల్లు రామలింగయ్య మధ్యలో కల్పించుకుని "ఓకే రాజా! చిచ్చుబుడ్లు ఏం ఖర్మరా బాబు. ఓ వంద రుపాయలకు కొనుక్కో. మీ అమ్మ చిచ్చుబుడ్లకంటె ఇవ్వనందికానీ టపాకాయలకు ఇవ్వనని చెప్పలేదుగా. ముందిలాగే చెబుతుంది మీ అమ్మ. తర్వాత నువ్వు వంద అడిగితే రెండొందలిస్తుంది" అంటాడు.

"ఏమండీ! రెండొందలిస్తానా! ఎంత బాగా చెబుతున్నారండీ! రెండొందలు కాదు. రెండు తగిలిస్తాను. దీపావళట దీపావళి. ఇది కలియుగమండీ! ఈనాడు మనిషికి ఏ రోజుకారోజే దీపావళి' అంటుంది.





"సోగ్గాడు"లో రాజబాబు, శోభన్ బాబు

సూర్యకాంతం. "ఏరనీ! ఏమిటే గృహ పార్లమెంటులోలా రోజుకొక రూల్ పాసు చేసేస్తున్నావు. దీపావళి అనేది ఈనాటిది కాదే. అనాది నుంచీ మన పెద్దవాళ్ళు చేస్తూవస్తున్న పండుగలలో ఒకటి దీపావళి. గుర్తుంచుకో" అంటాడు రామలింగయ్య.



"వింత ఇల్లు–సంత గోల"లో ప్రభ, సత్యనారాయణ

# నరకాసురుడే నయం!

"మీ విలాసాలకు, వినోదాలకు వెచ్చించడానికి కాదు డబ్బు. ఈ ఆస్తి నాది. ఇందులో అనవసరపు ఖర్చులకు చోటుండదు. అవసరపు ఖర్చులకు అవధులుంటాయి. నరకాసురుడు ఎప్పుడో చచ్చాడు. వాడు చచ్చిన రోజున మనం పండుగ జరుపుకోవడమేమిటి? ఆ యుగంలో అంటే వాడివల్ల బాధలుపడుతున్న వారికి విముక్తి కల్గింది. అందుకే ఆ నాడు వాళ్ళు పండుగ జరిపారు కాని నేటి యుగంలో నరకాసురుణ్ణి మించిన నరరూపరాక్షసులు మనల్ని పీడిస్తున్నారు వివిధ రూపాల్లో. వీరందరూ చచ్చినరోజున మనం దీపావళి చేసుకుందాం" అంటుంది సూర్యకాంతం

"నీ చాదస్తం నీది. నీ మొండితనం నీది. చెబితే తెల్సుకోవు. చెవిన వేసుకోకుండానే విస్తరాకుల పారేస్తావు. ఎప్పుడ్నించి చాదస్తం. కాస్త వాళ్ళు వీళ్ళు చెప్పేది కూడా వినాలి." అంటాడు రామలింగయ్య. ఇంతలో పెద కొడుకు పద్మనాభం "అమ్మోయ్! నాకు చిచ్చు బుడ్లంటే భయం కాకరొత్తులు కొనుక్కుంటాను. ఒక రూపాయ ఇవ్వవే" అంటాడు. "ఏం నాయనా? వాడి రోగం నీకు కూడా వచ్చిందా? కాకరొత్తులు కాల్చడానికి బుజ్జబ్బాయి ఏంటి నువ్వు? నీ పెళ్ళాన్ని అడిగి డబ్బులు తీసుకో. కాకరొత్తులేం కర్మ? తారాజువ్వలు కొనుక్కున్నా నేనే మననుు" అంటుంది సూర్యకాంతం.

ఆ మాట అంటుండగానే కోడలు పిల్ల రమాప్రభ, వియ్యంకుడు రావి కొండలరావు రానే వచ్చారు. వియ్యంకుడి హఠాత్ దర్శనానికి విసుపోయింది సూర్యకాంతం. కుశలాల అనంతరం "అల్లుణ్ణి మా ఇంటికి పంపండి. దీపావళి కదా. అల్లుడు, అమ్మాయి దీపావళి వేడుకలు చేసుకుంటారు." అంటాడు రావి కొండలరావు. "పంపించడానికి అభ్యంతరం లేకనుకోండి. కాని, అల్లుడికి దీపావళికి ఏం ఇవ్వాలనుకున్నారు" అంటుంది సూర్యకాంతం.

# తుపాకాయల కష్టం!

"ఇవ్వాల్సింది, ఇవ్వాలనుకున్నది పెళ్ళి


రోజే ఇవే కాసుకదండీ. ఇకపోతే ఇవ్వ డానికి ఈ టపాకాయల మూటే మిగిలింది." అంటూ ఓ పెద్ద ప్యాకెట్ విప్పసాగాడు రావి కొండలరావు. "టపాకాయలను ఇంత తగలెట్టారా? ఆ డబ్బులో అల్లుడికి ఓ వుంగరం వేసి పెట్టివుండొచ్చు. ఆచారం. ఆచారం అంటూ ఆదిమానవుల్లా తయారౌతున్నారు మనుషులు" అంటుంది సూర్యకాంతం.

చలి చాటు విన్న పద్మనాభం పెళ్లాం వచ్చి పది నిమిషాలైనా పెళ్లం కొట్టిన రాయిలా అలాగే నిలబడి చూస్తుంటాడు. "ఏవండీ! మీకోసం ఎన్ని టపాకాయలు, రాకరొకులు చిచ్చుబుడ్లు మతాబులు తెచ్చానో చూశారా! మీ ఇష్టం వచ్చినట్లు కాల్చండి" అంటుంది అమాయకురాలు రమాప్రభ. "ఎప్పుడో ఆలోచిస్తున్న పద్మనాభానికి "కాల్చండి" అనే మాట వినిపించింది. చాలాసేపట్నుంచి సిగరెట్ కాలుదామనుకుంటుండిన పద్మనాభం భార్య గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో సిగరెట్ అంటించేశాడు. టపాకాయలు కాల్చడానికే సిగరెట్ అంటించాడని రమాప్రభ చటుక్కున ప్యాకెట్ లోని ఒక సరాన్ని పద్మనాభం నోటి దగ్గరకి తీసుకొచ్చి పెట్టింది. ఇంకేముంది? ఒకటే ఢమఢమ శబ్దం. కుర్చీలో కూర్చున్న పద్మనాభం ఎగిరి గంతేసి అల్లంత దూరాన పడ్డాడు. అరుగుమీద కూర్చున్న సూర్యకాంతం ఒకటే అరుపులు మొదలెట్టింది. సందు చిక్కింది గదా అని రాజబాబు, అల్లు రామలింగయ్య, రావి కొండలరావు ప్యాకెట్ లో వున్న మొత్తం టపాకాయలు కాల్చేశారు. దీపావళి రేపంటే ఈ రోజే టపాకాయలన్నింటిని కాల్చి పారేశారు. ఇల్లంతా ఒకటే పొగమయం. మందుల వాసన. సూర్యకాంతం అరుపులు విని ఇరుగు-పొరుగు వాళ్ళంతా పరిగెత్తుకొచ్చారు. ఇల్లంటుకుందేమో అని కొంతమంది నీళ్ళ బిందెలు తెచ్చారు.

"ఏమండోయ్! బిందెలెటుకొచ్చారు. ఎవరి నెత్తిన పొయ్యాలనీ" అంటూ హాస్యంగా పలికారు రాజబాబు, రామలింగయ్య, రావి కొండలరావు. "ఇల్లంటుకుందేమో అని భయపడి వచ్చాం" అన్నారు వచ్చినవాళ్ళు. "ఇల్లంటుకోలేదండి. ఇంట్లో



"వనజ-గిరిజ"లో రామకృష్ణ, జమున



"దేవుడున్నాడు జాగ్రత్త"లో కాంతారావు, త్యాగరాజు, ప్రభాకరరెడ్డి

ఫోన్సు { ఆఫీసు : 149&198
రెసి : 189

గ్రామ్సు :
"FERTILISERS"

ది ఫర్టిలైజర్సు
& ఇండస్ట్రియల్
కార్పొరేషన్
నిడదవోలు
(ప॥ గో॥ జిల్లా)

ఎరువుల హోల్ సేల్ డీలర్లు
మరియు
1. హిందూస్థాన్ స్టీల్ లిమిటెడ్
(ఎఫ్ & సి డివిజన్)
2. ది ఫర్టిలైజర్ కార్పొరేషన్
ఆఫ్ ఇండియా లిమిటెడ్
లకు తూర్పు, పశ్చిమ గోదావరి
జిల్లాల యందు డిస్ట్రిబ్యూటర్సు

టపాకాయ లంటుకున్నాయి. టపాకాయలంటించినందుకే ఇంత గొడవబెట్టింది మా అమ్మ. ఇల్లంటుకుంటే మా అమ్మే పరుగెట్టుకొచ్చేది." అన్నాడు రాజబాబు. "ఓస్ ఇంతేనా! దీపావళి సమయంలో టపాకాయలు కాల్చిందానికా ఈ రాద్ధాంతం! వింతగా వుందే" అంటూ పగలబడి నవ్వడం మొదలెట్టారు అందరు. వారితో బాటె రాజబాబు, రామలింగయ్య, రావి కొండలరావు, పద్మనాభం, రమాప్రభ కూడా తెగనవ్వడం ప్రారంభించారు. సూర్యకాంతం మాత్రం పెదముఖం పెట్టింది. "నవ్వండి! నవ్వండి. ఏదైనా జరిగితేగానీ తిక్క కుదరదు మీకు" అంటుంది సూర్యకాంతం. ఇదిలా వుండగానే ఎవరికీ తెలియకుండా రమాప్రభ బట్టలస్టాండ్ దగ్గర చిచ్చుబుడ్డి ఒకటి అంటించింది. ఇక చెప్పాలా! ఒకటే మంటలు. అంతవరకూ హాస్యాస్పదంగా భావించిన వారందరూ ఈ ఘోరాన్ని చూసి గబగబా చేతినున్న నీళ్ళ బిందెలు ఆ మంటల్లో పోశారు. మంటలు ఆరిపోయాయి.

## దీపావళి కనువిప్పు!

నే చెబితే విన్నారా! దీపావళి, దీపావళి అంటూ టపాకాయలు కాల్చారు. ఇంకొంచెమైతే ఇల్లే అంటుకుపోయేది" అంది దుఃఖంగా సూర్యకాంతం. ఇంతలో రాజబాబు "అమ్మా! నువ్వు దీపావళి చేయకూడదన్నావుగా. అందుకే నరకాసురుడికి కోపం వచ్చింది. తన కోపాన్ని వెంటనే కార్యరూపంలో చూపెట్టేశాడు" అన్నాడు. అంతసేపూ అగ్ని మంటలను గూర్చి ఆలోచిస్తున్న అందరూ ఈ మాట వినేసరికి పకపక నవ్వసాగారు." అందుకే. అన్నారు పెద్దలు. ఆదిగా వస్తున్న ఆచారాలను ఎదురిస్తున్న చరిత్రతో ముడిపెట్టి, అలవాట్లను మంటగలపడం మూర్ఖత్వమే అవుతుంది. దీపావళి పండుగ దేశమంతా చేసుకుంటారు. అందరితోపాటు మనం అనుకోవాలే గాని నా పద్ధతి నా దంటే కుదరదు" అన్నాడు రామలింగయ్య, ఇంత చెప్పాక, సూర్యకాంతం "సరే, మీ ఇష్ట ప్రకారమే దీపావళి ఘనంగా చేద్దాం" అంది. ఆ మరుసటి



"ఈ కాలం దంపతులు"లో
హేమాచౌదరి

రోజే సూర్యకాంతం. అల్లు రామలింగయ్య, రావి కొండలరావు, రాజబాబు, పద్మనాభం, రమాప్రభలు "దీపావళి" పండుగను ఎంతో సంబరంగా చేశారు. ఆ రోజునుంచి అందరిలో కొత్త మార్పులు వచ్చాయి. బాబు తాగడం మానేశాడు. పద్మనాభం అమ్మ మాటే వేదం అనే అలవాటును వదిలేశాడు. శ్రీమతి చెప్పిందానికి తాళం వెయడం మర్చిపోయాడు అల్లు రామలింగయ్య. టపాకాయల శబ్దం చిచ్చుబుడ్డి చిచ్చురలు రమాప్రభను పిడుగులా మార్చేశాయి. ఇదంతా చూసి రావి కొండలరావు సంతోషించాడు. లోపల బాధపడ్డా పైకి నవ్వుతూ కవ్వించడం మొదలుపెట్టింది ఆ రోజునుంచి సూర్యకాంతం.

[ఇది కేవలం వూహాగానం మాత్రమే. ఎవ్వరిని ఉద్దేశించి వ్రాసినది కాదు. ఎవ్వరికీ వర్తించదుకూడా. తెరపై ఆయా సినీ కళాకారులు ధరించే పాత్రల స్వభావాల వూహా చిత్రణే ఈ స్కెచ్.]